# అశ్వ నృత్యాలు

ఈ నృత్యాలు చాలా పూర్వ కాలము నుంచి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్రచారంలో ఉన్నాయి. దసరా ఉత్సవ సమయాల్లో ఈ నృత్యాలను ముఖ్యంగా నిమ్న జాతుల వారు ప్రదర్శిస్తూ ఉంటారు. గొంతాలమ్మను చేలో ప్రతిష్ఠించి తొమ్మిది రోజులు ఉత్సవం జరిపి , గొంతాలమ్మను సంతృప్తి పరచి సాగనంపుతారు. ఈ ఉత్సవంలో డబ్బు, వస్త్రం, ధాన్యం సంపాదిస్తారు.

ఈ అశ్వ నృత్యానికి మెడవరకు గల ఒక గుర్రపు తలను పేడతో చేయించి వివిధ రంగులతో అలంకరించి, ఇతర శరీర భాగాన్ని అంతా తేలిక వెదురు బద్దలతో గుర్రపు ఆకారాన్ని తయారు చేసి - చుట్టూ ఒక రంగు చీరను కట్టి - అట్లా తయారు అయిన గుఱ్ఱాన్ని చంకలకి తగిలించుకుని , వెనక్కి ముందుకీ ఎగురుతూ అద్భుతంగా నృత్యం చేస్తారు.

వీరి నృత్యానికి ఉత్తేజం కలిగించేది డప్పుల వాయిద్యం. వాయిద్యపు వరుసలని అనుసరించి ఉద్ధృతంగా ఉత్సాహంగా నాట్యం చేస్తూ ఉంటారు.

కొద్ది సేపు డప్పులకి విరామం ఇచ్చి అందరూ సమిష్టిగా చేతుల్లో చిరుతలు పుచ్చుకుని జానపద గేయాలు పాడుతూ నృత్యం చేస్తారు. "కంచెలు చెరిగే చేడి కురులపై - తుమ్మెదలాడిన ఓలాల!' అనే ప్రసిద్ధ జానపద గేయం ఈ సందర్భంలోనిదే.

మనుషులు ఒక్కళ్ళే కాకుండా, అసలు సిసలు గుర్రాలతో నాట్యం చేయించే విధానం కూడా గుంటూరు జిల్లాలో ప్రచారంలో ఉంది. గుర్రాన్ని, వివిధ సామాగ్రితో శోభాయమానంగా అలంకరించి నాలుగు



Vamsi M Maganti www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కాళ్ళకి గజ్జెలు కట్టి తప్పెట వాయిద్యానికి అనుగుణంగా లయప్రకారం ఆ గుర్రంతో నృత్యం చేయిస్తారు. ఈ నృత్యం కన్నుల పండువుగా ఉంటుంది అని వేరే చెప్పనక్ఖరలేదు అనుకుంటా.

"నాయుడోళ్ళింటి కాడ - నల్ల తుమ్మ చెట్టు కింద" అనే జానపద గేయం, "ఒకరీకి కాళ్ళు ఇచ్చాన్ - ఒకరీకి చేతులు ఇచ్చాన్" అనే గేయం ఆ అశ్వనృత్యం సమయంలో అద్భుతంగా ఉపయోగిస్తారు.

ఇంకా ఈ నృత్యం గురించి ఇతర వివరాలు మీకు తెలిస్తే, తెలిసిన విశేష వివరాలు పంపించమని విన్నపము

మీ వంశీ

Keywords: aSwa nrutyam, aSva nrityam, gurram, Andhra dESa kaLalu, jAnapada gEyamulu, jAnapada kaLA rUpamulu, jAnapada kaLA rUpAlu, Krishna jillA, gunTur jillA kaLalu, tappeTa, Dappu, gontAlamma, chEnu



PDF created with pdfFactory trial version www.pdffactory.com